




ప్రజాజ్యోతి
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
శనివారం 2 ఆగస్టు 2025 పేజీలు : 10

# అర్హులైన ఇందిరమ్మ ఇళ్లకు కావలసిన ఇసుక ప్రభుత్వమే ఉచితంగా ఇస్తుంది

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుకను అర్హులైన లబ్ధిదారులకు ఉచితంగా కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. శుక్రవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక బుకింగ్ విధానంపై రాష్ట్ర స్థాయిలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణా కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో పార్టీలకతీతంగా
# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- పంటను మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు
- పండగ వాతావరణంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం
- రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ
- వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి



## భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం ఇప్పించాలని మంత్రికి వినతి పత్రం




## పాఠశాలలు,హాస్టల్స్ నిర్వహణలో
# ఎలాంటి నిర్లక్ష్యం చేసిన తగిన చర్యలు తప్పవు

గురుకులాలు,సంక్షేమ శాఖల వసతి గృహాల విద్యార్థుల పట్ల నిర్లక్ష్యానికీ తావులేదని, ఉండవల్లి జ్యోతిబాపూలే బిసి బాలుర గురుకుల పాఠశాలలో జరిగిన సంఘటన పునరావృతం కాకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశం హాల్‌లో రెసిడెన్షియల్ పాఠశాలలు ,హాస్టల్స్ నిర్వహణపై జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. పాఠశాలలు, హాస్టల్స్ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చేసిన తగిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఇటీవల ఒక పాఠశాలలో జరిగిన ఘటనపై డిప్యూటీ వార్డెన్, సూపర్వైజర్‌లను సస్పెండ్ చేసిన విషయాన్ని గుర్తుచేశారు.

# ప్రజా ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- పంటను మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు
- పండగ వాతావరణంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం
- రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ
- వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి



**పెబ్బేరు, ఆగస్టు 01 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలను నెరవేర్చడంతో పాటు ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి నియోజకవర్గంలోని పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని సహర గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో వనపర్తి శాసన సభ్యులు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డుల గురించి ప్రజలు 10 సంవత్సరాలు ఎదురు చూసారని కానీ గత పాలకులు ఇవ్వలేకపోయారని విమర్శించారు. పది సంవత్సరాల్లో వాళ్లే లబ్ధి పొందారు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. 10 సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డులు లేక పెళ్లి అయిన వారి పేర్లు, పిల్లల పేర్లు రేషన్ కార్డుల్లో చేర్పించకపోవడంతో లబ్ధిదారులు చాలా నష్టపోవడం జరిగిందని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు ప్రజలకు అవసరమైన అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ రెండు పథకాల్లో కొంత సాంకేతిక సమస్య వల్ల కొంతమందికి లబ్ధి చేకూరడం లేదని త్వరలోనే సమస్యను పరిష్కరించి అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామన్నారు. నిరుపేద ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుందన్నారు. పార్టీలకతీతంగా పారదర్శకంగా అర్హులైన వారికి ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ళు మంజూరు చేసి ఒక్కో ఇంటికి రూ. 5.00 లక్షలు లబ్ధిదారుల ఖాతాల్లో జమచేయడం జరుగుతుందన్నారు. ఇప్పుడు రాని వారికి రెండవ దఫా మళ్ళీ ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని మహిళలకు 360 కోట్లు వడ్డీ లేని రుణాలు అందజేయడం జరిగింది. రైతు భరోసా, రైతు రుణమాఫీ తదితర పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. రెండు లక్షల రూపాయల వరకు ఉన్న రైతుల రుణాలను 21 వేల కోట్లతో రైతు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రైతులు పండించిన పంటను మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేసిందన్నారు. నిరుద్యోగ యువతకు 65 వేల ఉద్యోగాలు, ప్రైవేట్ రంగంలో లక్ష ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఒక పండగ వాతావరణంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీలో 545 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. దీనిద్వారా 2200 మందికి లబ్ధి చేకురనున్నట్లు తెలిపారు. వనపర్తి జిల్లాలో 32,942 మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి నెలకు 6 కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం అందజేస్తున్నట్లు తెలిపారు. ఎన్నో రోజుల నుండి ఎదురుచూస్తున్న రేషన్ కార్డు లబ్ధిదారులు కల కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతుందన్నారు. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని ఎవరికైనా ఇప్పుడు మంజూరి కానీ పక్షంలో తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్సీ వర్గీకరణ చేసి ఆర్డినెన్స్ చేసి అమలు చేయడం జరుగుతుంది. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన పాద యాత్ర సందర్భంగా కులగణన చేయించాలనే సూచనలతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి 1.4 లక్షల మంది ఉద్యోగులతో కులగణన చేయించి బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఆర్డినెన్స్ పాస్ చేసి గవర్నర్ కు పంపడం జరిగిందన్నారు. బి.సి రిజర్వేషన్ బిల్లుకు కేంద్రం అడ్డంకులు సృష్టించి ఆమోదం తెల్పడం లేదన్నారు. దీనికొరకు త్వరలో డిల్లి వెళ్ళి కేంద్ర మంత్రులతో మాట్లాడి ఒప్పిస్తామని, ఒక వేళ ఒప్పుకోకుంటే జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేస్తామని చెప్పారు. ధరణినీ అడ్డం పెట్టుకొని గత పాలకులు రాష్ట్రంలో 18 లక్షల ఎకరాలు భూ కబ్జాలకు పాల్పడ్డారని, భూభారతి చట్టం ద్వారా వాటినీ తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. వనపర్తి పెబ్బేరు రోడ్డు విస్తరణ పనులు త్వరలో పూర్తి అవుతుందన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసేవిధంగా బాధ్యత తీసుకుంటానని అన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీలో కొత్త గోదాము, ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం అనేది ఒక బృహత్తర కార్యక్రమంగా అభివర్ణించారు. ఎన్నో రోజుల నుండి పేద ప్రజలకు రేషన్ కార్డులు జారీ కాలేదన్నారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పేద ప్రజల కొత్త రేషన్ కార్డుల కల ప్రభుత్వం నెరవేర్చిందని, కొత్త రేషన్ కార్డులతో పాటు ఇప్పటికే ఉన్న పాత రేషన్ కార్డులలో కొత్తగా వచ్చిన వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి ఆధునీకరించడం జరిగిందని తెలిపారు. కొత్త రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డు ఉన్నవారికి ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇప్పుడు కార్డులు పొందిన వారు రేషన్ షాపులో మూడు నెలల బియ్యం తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, తహసిల్దారు మురళి, మార్కెట్ కమిటి చైర్మన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం ఇప్పించాలని మంత్రికి వినతి పత్రం



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 01 (ప్రజా జ్యోతి):** మఖ్తల్ నారాయణ పేట్ కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన పరిహారం ఇప్పించాలని, బలవంతపు భూసేకరణ ఆపాలని,కోరుతూదభూ నిర్వాసితుల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి,మత్స్య, క్రీడల యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకటి శ్రీహరికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు జి. వెంకటరామిరెడ్డి భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షులు మచ్చన్దర్,ఉపాధ్యక్షులు ధర్మరాజు సంఘం నాయకులు గోపాల్ రెడ్డి,తరుణ్ రెడ్డి,ఆంజనేయులు, గోవింద్ రాజ్, మహేష్ కుమార్ గౌడ్, మొగులప్ప,లక్ష్మీకాంత్,హనుమంతు, రాఘవేందర్ రెడ్డి,తిమ్మారెడ్డి,జిలాని,శ్రీనివాస్ గౌడ్,మాల నర్సింలు,రాజు గౌడ్,పేరపళ్ళ ఆంజనేయులు, అంజప్ప,శ్రీశైలప్ప,అనంతరెడ్డి, దొల్లె కిష్టప్ప,కనకప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేను తప్పు చేయలేదు...

**హైదరాబాద్ :** తాను ఎలాంటి తప్పు చేయలేదని, త్వరలో అన్ని విషయాలను బయటపెడతానని సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత అన్నారు. ఆమెను పోలీసులు తమ కస్టడీకి తీసుకున్నారు. అంతకుముందు గాంధీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆమెను నార్త్ జోన్ డీసీపీ కార్యాలయానికి విచారణ నిమిత్తం తరలించారు. గోపాలపురం పోలీసులు ఆమెను ప్రశ్నించనున్నారు. కోర్టు ఆమెను 5 రోజుల పోలీసు కస్టడీకి అనుమతించింది.గాంధీ ఆసుపత్రి వద్ద ఆమె మాట్లాడుతూ, తాను ఎలాంటి తప్పు చేయలేదని అన్నారు. ఒక ఆర్మీ వ్యక్తి తనపై తప్పుడు ఆరోపణలు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. త్వరలో అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని ఆమె అన్నారు.సృష్టి సరోగసి అక్రమాల కేసులో డాక్టర్ నమ్రత ఏ1గా ఉన్నారు. సరోగసి పేరుతో ఆమె పలువురు దంపతులను మోసం చేసినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఏజెంట్ల సాయంతో అసోంకు చెందిన మహిళల నుంచి పిల్లలను కొనుగోలు చేసి తీసుకువచ్చి, ఆయా దంపతులకు వారి బిడ్డలుగా అప్పగించే వారని ఆరోపణలు వున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా వీర్యం, అండాలు సేకరించి ఇతర రాష్ట్రాల్లో విక్రయించారు.

## కంటోన్మెంట్‌లో రేషన్ కార్డుల పంపిణీ పాల్గొన్న మంత్రి పొన్నం

**కంటోన్మెంట్ :** తెలంగాణ లో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ అంశంపై సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో అర్హులైన పేద ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, కలెక్టర్ హరిచందన చేతుల మీదుగా రేషన్ కార్డులను పంపిణీ చేశారు.అర్హులైన ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డులను అందచేస్తు చేయుత అందిస్తున్నట్లు వెల్లడించారు.కంటోన్మెంట్ లోని 1150 మందికి రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని అన్నారు.గత ప్రభుత్వంలో ఉప ఎన్నికలు, ఎన్నికల సమయంలోనే ప్రభుత్వ పథకాలకు ప్రాధాన్యత ఉండేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయడమే మా ధ్యేయమని అన్నారు.ఆషాడ మాసంలో బోనాల పండుగ సంబరాలు జరిగితే శ్రావణమాసంలో రేషన్ కార్డుల సంబరాలు జరుగుతున్నాయన్నారు.ఎమ్మెల్యే అనర్హత పిటిషన్ అంశంపై సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని,తెలంగాణ శాసనసభ స్పీకర్ తుది నిర్ణయం తీసుకుంటారన్నారు. సారథి పోర్టల్ విషయంపై ఇప్పటివరకు ఫిర్యాదులు లేవని ప్రారంభ దశలో కొన్ని సాంకేతిక సమస్యలు ఎదురైతే వాటిని పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని తెలిపారు.

## పారమిత ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ :** స్థానిక నగరంలోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో ఈరోజు ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత సమన్వయకర్తలు స్కార్ఫ్ లు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ అనేది ప్రపంచంలోనే అతి పెద్ద సేవా సంస్థ. సమాజ సేవ కొరకు సిద్ధంగా ఉంటాము అనే నినాదంతో ప్రజలకు సేవ చేస్తుంది, కావున ప్రతీ విద్యార్థి ఈ కార్యక్రమంలో పాల్గొని 4 సంవత్సరాల శిక్షణ తీసుకుని గవర్నర్ రాష్ట్రపతి అవార్డులు పొంది క్రమశిక్షణ విలువలతో కూడిన జీవితాన్ని గడుపుతూ దేశసేవ చేయాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా: ఇనుగంటి ప్రసాదరావు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థినీ విద్యార్థులకు ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవ శుభాకాంక్షలు

# పాఠశాలలు,హాస్టల్స్ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చేసిన తగిన చర్యలు తప్పవు:

జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్




**గద్వాల ఆగస్టు01(ప్రజా జ్యోతి ప్రతినిధి):**గురుకులాలు,సంక్షేమ శాఖల వసతి గృహాల విద్యార్థుల పట్ల నిర్లక్ష్యానికి తావులేదని, ఉండవల్లి జ్యోతిబాపూలే బిసి బాలుర గురుకుల పాఠశాలలో జరిగిన సంఘటన పునరావృతం కాకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసీ సమావేశం హాల్‌లో రెసిడెన్షియల్ పాఠశాలలు ,హాస్టల్స్ నిర్వహణపై జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. పాఠశాలలు, హాస్టల్స్ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చేసిన తగిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఇటీవల ఒక పాఠశాలలో జరిగిన ఘటనపై డిప్యూటీ వార్డెన్, సూపర్వైజర్‌లను సస్పెండ్ చేసిన విషయాన్ని గుర్తుచేశారు.నిర్లక్ష్యం వహించిన ఇతర సంబంధిత అధికారులకు కూడా మెమోలు జారీ చేశామని తెలిపారు.పాఠశాలలో విద్యార్థుల సంక్షేమం కోసం మండల స్థాయి అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని అన్నారు.అన్ని మండలాలకు జిల్లా స్థాయి స్పెషల్ అధికారులను నియమించడం జరిగిందని,ప్రతి నెలా కనీసం రెండు సార్లు పాఠశాలలు సందర్శించి అక్కడి విద్యా భద్రత,మౌలిక వసతులైన త్రాగునీరు ,మరుగుదొడ్లు ,ఇతర అవసరాలను సమీక్షించాలని సూచించారు. తహసీల్దారులు ,ఎంపీడీవోలు తమ పరిధిలోని వసతి గృహాలలో తనిఖీలు నిర్వహిస్తూ అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు వెంటనే స్పందించాలన్నారు .విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారంతో కూడిన భోజనం తప్పనిసరిగా అందించాలని,ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆహార కమిటీ పర్యవేక్షణలో,ప్రతి రోజు భోజన నాణ్యతను పరిశీలించి,ఇద్దరు విద్యార్థుల సంతకాలతో రికార్డులు నిర్వహించాల్సిందిగా ఆదేశించారు. మెనూలో పేర్కొన్న ఆహార పదార్థాలలో ఏదైనా లోపం ఉంటే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.స్కూళ్లను లేదా హాస్టల్స్‌ను సందర్శించే సమయంలో తాగునీరు, మరుగుదొడ్లు,పరిసరాల పరిశుభ్రత,స్టోర్ రూమ్,కిచెన్ వంటి కీలక మౌలిక వసతుల పరిస్థితిని తప్పనిసరిగా పరిశీలించాలని, నాణ్యతలేని పురుగుల బియ్యం ఉంటే వెంటనే మార్చుకోవాలని సూచించారు. వసతి గృహాలలో ఏదైనా సమస్యలు తలెత్తితే వెంటనే తహసిల్దార్,ఎంపీడీఓ,పోలీస్ అధికారులకు తెలియపరచాలని, తహసిల్దార్ మండల స్థాయి మెజిస్ట్రేట్ కాబట్టి వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఏమైనా తీవ్ర సమస్యలు తలెత్తితే ఇట్టి విషయాన్ని వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలు, హాస్టల్స్ ప్రాంగణాలలో అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని పూర్తిగా నిషేధించాలని ,ముఖ్యంగా బాలికల హాస్టల్స్ విషయంలో మరింత నిఘా పెట్టాలన్నారు .జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ, జిల్లాలో ఎలాంటి సంఘటన జరిగినా పోలీసు శాఖ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని,వసతి గృహాల ప్రతి విషయం పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ,అధికారుల నిర్లక్ష్యం ,ఇతర వ్యక్తుల ప్రమేయం వల్ల విద్యార్థులు రోడ్లపైకి రావడం జరిగింది అన్నారు. పాఠశాలలు,వసతి గృహాలలో అనధికార వ్యక్తులు, ముఖ్యంగా మహిళల హాస్టల్లో ప్రవేశించకుండా కఠిన నిబంధనలు పాటించాలన్నారు.విద్యా వ్యవస్థలో బయటి వారికి అనుమతించకూడదని, వసతి గృహాల విద్యార్థుల హక్కులకు భంగం కలిగించే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.అలాగే పాఠశాలల ఆవరణలో స్థానికులు రాత్రిపూట మద్యం త్రాగడం వంటి చర్యలు పాల్పడే వారిపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల స్థాయిలో అధికారులు ,పోలీసు విభాగం పరస్పరం సమన్వయంతో పనిచేయాలని సూచించారు.పోలీసు శాఖ జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ రావు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, ఆర్డీఓ అలివేలు,అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు ,స్పెషల్ ఆఫీసర్స్,విద్యా శాఖ అధికారులు,కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల ప్రిన్సిపాళ్లు మరియు ఇతర ఉన్నతాధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ఇందిరమ్మ ఇళ్లకు కావలసిన ఇసుక ప్రభుత్వమే ఉచితంగా ఇస్తుంది

:జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



**గద్వాల ఆగస్టు01(ప్రజా జ్యోతి ప్రతినిధి):**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుకను అర్హులైన లబ్ధిదారులకు ఉచితంగా కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు.శుక్రవారం ఐడిఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక బుకింగ్ విధానంపై రాష్ట్ర స్థాయిలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణా కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం సంకల్పంతో పేదలకు స్వంత ఇల్లు కల్పించే దిశగా ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రియాశీలకంగా అమలవుతోందని తెలిపారు.ఈ పథకంలో భాగంగా ఇళ్లు మంజూరైన లబ్ధిదారులందరికీ ఇసుకను పూర్తిగా ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.ఇసుక లోడింగ్ రవాణా చార్జీలను లబ్ధిదారులు భరించుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇల్లు పథకానికి అవసరమైన ఇసుక సరఫరా కోసం తుమ్మిళ్ల ప్రాంతంలో ఉన్న ఒక ఇసుక రీచ్‌ను గుర్తించినట్లు తెలిపారు.రేట్ చార్ట్‌ను సిద్ధం చేసి,లబ్ధిదారుల జాబితాను త్వరగా సమర్పించినట్లయితే ఉచిత ఇసుకను అర్హులైన లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేసేందుకు వీలు పడుతుందని తెలిపారు.ఒక్కో ఇంటి నిర్మాణానికి 25 క్యూబిక్ మీటర్ల ఇసుక అందించనున్నట్లు వెల్లడించారు.లబ్ధిదారులకు మట్టిని ఇప్పటికే పంపిణీ చేసే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.ఇసుక రవాణాకు ట్రాక్టర్ యజమానులు రిజిస్ట్రేషన్ చేసుకున్న ట్రాక్టర్ల ద్వారా లేదా సొంత ట్రాక్టర్ల ద్వారా రవాణా చేసుకోవాలని సూచించారు.ఇసుక పక్కదారి పట్టకుండా రెవెన్యూ అధికారులు పర్యవేక్షించాలని .ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ కాశీనాథ్, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు,తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్నఆర్ కిషోర్



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)** ఆగస్టు 01: అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆర్,కిషోర్ గద్వాల్ లోని తన పని ముగించుకొని అలంపూర్ కి తిరుగు ప్రయాణంలో వస్తుండగా ఎర్రవల్లి చౌరస్తా వెళ్లే మార్గంలో బైకు కారు ఢీకొనడంతో అట్టి విషయాన్ని గమనించిన కిషోర్ వెంటనే తన వాహనాలు ఆపి బైక్ వ్యక్తి రక్తం మడుగులో ఉండగా ఆ వ్యక్తికి మనోధైర్యం చెప్పి అంబులెన్స్ కి ఫోన్ చేసి ఎమర్జెన్సీ చికిత్స కోసం కర్నూల్ హాస్పటల్ కు తరలించి తన మానవత్వాన్ని చాటుకోవడం జరిగింది.

## అలంపూర్ ఏరియా ఆసుపత్రిలో వైద్యాధికారుల కాంట్రాక్టు నియామకాలు

**గద్వాల ఆగస్టు01(ప్రజా జ్యోతి ప్రతినిధి):**జిల్లా ప్రధాన ఆస్పత్రిలో కాంట్రాక్ ప్రాతిపదికన వైద్య పోస్టుల నియామకం కొరకు దరఖాస్తులు కోరుతున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రమేష్ చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు.అల్లంపూర్ ఏరియా ఆస్పత్రిలో అవసరమైన గైనకాలజిస్ట్-2,జనరల్ సర్జన్-2,జననరల్ మెడిసిన్-2, అనస్థిటిస్ట్-2,ఈ ఎన్ టి-1,ఆర్థోపెడిక్-1,పాథాలజిస్ట్-1,సైక్రియాటిస్ట్-1,డెర్మటాలజిస్ట్ -1అలాగే అలంపూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు జనరల్ మెడిసిన్-1, పెడియాట్రిసియన్ -1,జిడిఎంఓ లు(ఎం బి బి ఎస్)-2 కాంట్రాక్టు పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ప్రధాన ఆసుపత్రి సుకరింటెండెంట్ డాక్టర్ రమేష్ చంద్ర ప్రకటన ద్వారా తెలిపారు.దరఖాస్తుదారులు ఈనెల 07 తేదీన అలంపూర్ ఏరియా హాస్పిటల్, అలంపూర్ క్రాస్ రోడ్,పుల్లూర్ నందు వాక్-ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు

## గౌని వారి వివాహ వేడుకలో పాల్గొన్న డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి



**పెబ్బేరు ఆగస్టు01 ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని బుచ్చా రెడ్డి గారి కుమారుడు గౌని ఓంప్రకాష్ రెడ్డి సోని వారి రిసెప్షన్ జెవిఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి హాజరైన డాక్టర్ జిల్లేల ఆదిత్య రెడ్డి వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు నేషనల్ కోఆర్డినేటర్ నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు, తోమాలపల్లి కృపాకర్ రెడ్డి ఎండి బాబా జనపెట నాగరాజు ఈశ్వర్ రెడ్డి పాతపల్లి చంద్రశేఖర్ అయ్యవారిపల్లి ఆనంద్ సాగర్ కురుమూర్తి శశిధర్ రెడ్డి, తిప్పాయిపల్లి నవీన్ గౌడ్ భరత్ విజయ్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి రాజు నాయక్ పి అనిల్, ఆరీప్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలోని బస్తీ దవాఖాన,ట్రేడింగ్ కంపెనీ గోదాంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల ఆగస్టు01(ప్రజా జ్యోతి ప్రతినిధి):**వర్షాకాలంలో వ్యాప్తి చెందే సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని బస్తీ దవాఖానను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వైద్య సేవలు ప్రజలకు సమర్థవంతంగా అందించేందుకు అధికారులు పూర్తిస్థాయిలో పని చేయాలని అన్నారు. ఆశ వర్కర్ల వద్ద జ్వరం ,దగ్గు వంటి సీజనల్ వ్యాధుల నివారణకు అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.దోమల నివారణకు బ్లీచింగ్, ఆయిల్ బాల్స్ కిరోసిన్ వంటివి వినియోగించాలని,గతంలో ఎక్కువ కేసులు నమోదైన ప్రాంతాలలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో గర్భిణులను వెంటనే జిల్లా ఆసుపత్రికి తరలించాలన్నారు.వైద్యసిబ్బంది పూర్తి నిబద్ధతతో విధులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.రైతులకు యూరియా, ఫర్టిలైజర్ అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గద్వాల్ మండలంలోని గంజిలో ఉన్న చిన్న కిష్టయ్య ట్రేడింగ్ కంపెనీ గోదాంను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.యూరియా స్టాక్, నాణ్యత,ఈ-పాస్ నమోదు ప్రక్రియను పరిశీలించారు.ప్రతి రైతు నుండి ఆధార్ వివరాలు సేకరించి మాత్రమే యూరియా విక్రయాలు జరగాలని,అధిక ధరలకు విక్రయాలు జరిగినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.స్టాక్ బోర్డుపై స్పష్టమైన వివరాలు ప్రతిరోజూ ప్రదర్శించాలని, ఈ-పాస్ యంత్రం ద్వారా మాత్రమే అమ్మకాలు జరగాలని ఆదేశించారు. ఎరువుల మొత్తం నిల్వలు,వినియోగ వివరాలతో సమగ్ర నివేదికను తక్షణమే ఇవ్వాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు .ఏవైనా కొరతలు ఉంటే,వెంటనే ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి సిద్దప్ప, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సంగీతలక్ష్మి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సెట్విన్ తో స్వయం ఉపాధికి ముందడుగు





-ఈనెల 8న ప్రారంభించనున్న మంత్రి వాకిటి శ్రీహరి

-అవకాశాన్ని నిరుద్యోగ యువత కదినియోగం చేసుకోవాలి

-మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత

**జడ్చర్ల : ఆగస్టు 01 (ప్రజా జ్యోతి)** సెట్విన్ స్కిల్ డెవలప్మెంట్ శిక్షణతో యువతీ యువకుల స్వయం ఉపాధికి ముందడుగు పడుతుందని ఈనెల 8న రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని ప్రారంభించనున్నారని జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత అన్నారు శుక్రవారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులో ప్రాణమానికి సిద్ధమవుతున్న సెట్విన్ స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి విజయ్ కుమార్ స్థానిక కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి చైర్ పర్సన్ పరిశీలించారు. సందర్భంగా చైర్ పర్సన్ పుష్పలత కమిషనర్ లక్ష్మారెడ్డి కోఆర్డినేటర్ విజయ్ కుమారులు మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో సెట్విన్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ శాఖ వారి ఆధ్వర్యంలో జడ్చర్ల పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారంతో నిరుపయోగంగా ఉన్న ఎస్టీ హాస్టల్ బిల్డింగ్ కు సుమారు పది లక్షల నిధులతో మరమ్మతులు చేయించి యువతీ యువకులకు స్వయం ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో మహిళలకు టైలరింగ్ బ్యూటీ పార్లర్ హౌస్ వైరింగ్ ఎలక్ట్రీషియన్ ఏసీ ఎలక్ట్రీషియన్ కంప్యూటర్ ఎమ్మెస్ ఆఫీస్ వంటి వాటిపై ఐదు రకాల టెక్నికల్ శిక్షణ ఇవ్వడానికి ఏర్పాట్లు చేపట్టారని ఇందులో చిక్షణ పొందుతున్న వారికి స్టడీ మెటీరియల్ బుక్స్ కూడా అందజేయడం జరుగుతుందని ఇందులో ఎడ్యుకేషన్ డ్రాప్ అవుట్ అయిన వారైనా పెళ్లి చేసుకొని ఇంట్లో ఉంటున్న మహిళలు అయినా వయసుతో సంబంధం లేకుండా 16 ఏళ్ల పైబడిన వారు ఎవరైనా ఈ శిక్షణ శిబిరంలో శిక్షణ పొందవచ్చని సెట్విన్ లో ఒక్క బ్యాచ్కు మూడు నెలల శిక్షణ ఉంటుందని ఒక్కో బ్యాచ్ కు 80 మంది అభ్యర్థులకు శిక్షణ అందిస్తామని శిక్షణ పొందిన వారికి తెలంగాణ ప్రభుత్వ గుర్తింపుతో సెట్విన్ సమస్త నైపుణ్య సర్టిఫికెట్లను అందజేస్తుందని తెలిపారు. చెట్నిలో శిక్షణ పొంది సర్టిఫికెట్లు పొందడం అంటే మినీ ఐటిఐ సర్టిఫికెట్ పొందినట్లేనని అన్నారు. ఈ శిక్షణకు నామమాత్రంగా రుసుము ఉంటుందని ఒక్క బ్యాచ్ కు 4.5లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని మొదటి విడత బ్యాచ్ ఖర్చు మొత్తాన్ని స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి స్వయంగా చెల్లిస్తానని చెప్పారని ఈ చదవకాశాన్ని జడ్చర్ల నియోజకవర్గ నిరుద్యోగ యువత యువతీలు గృహిణీలు ఎవరైనా సరే పదవ తరగతి పాసైన వారు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లత కుమ్మరి రాజు చైతన్య చౌహన్ విజయ్ కుమార్ రమేష్, గుండు ఉమాదేవి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ నిత్యానందం కాంగ్రెస్ పార్టీ నాయకులు భారత్, జావిద్, మాలిక్ షాకీర్ ,రఘు, షాగంటి రఘు, చిన్న బాబు,బాలు,ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం



ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్

**నర్వ జులై 1 ( ప్రజా జ్యోతి )** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు తప్పనిసరిగా అందజేస్తామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్తెలిపారు, శుక్రవారం నర్ర మండల పరిధిలోని లంకల గ్రామంలో లబ్ధిదారులకు మంజీరైన రేషన్ కార్డులను పంపిణీ చేసిన అనంతరం, ఆయా వాడలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారి స్థలాలలో ముగ్గులు వేసి భూమి పూజ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణ నిర్మాణ పనులను వేగవంతంగా చేసుకోవాలని తెలిపారు, అధికారులు మాట్లాడుతూ లబ్ధిదారులు తమ ఇండ్లను ఎనివెంటన నిర్మించుకోవాలని బిల్లుల విషయంలో ఎలాంటి జాప్యము జరగదని భరోసా ఇచ్చారు, అదేవిధంగా రేషన్ కార్డులు అవసరమైన అర్హులైన వాళ్లు తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు , ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజబాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డిని సన్మానించిన గ్రామస్తులు



**నర్వజులై 1( ప్రజా జ్యోతి )** వనపర్తి జిల్లా ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డిని శుక్రవారం నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో నర్వ గ్రామం మాజీ సర్పంచ్లు డాక్టర్ వెంకటేశ్వరరావు, కురుమారెడ్డి, ఆంజనేయులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు పూల మాలలతో సన్మానించారు, ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, చాకలి బొజ్జన రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి వేదికగా భరతనాట్య నృత్య ప్రదర్శన



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 01 ఆగస్టు (ప్రజా జ్యోతి)** నారాయణపేట జిల్ల వాసులు పూజారి అలేఖ్య గౌడ్ (అడ్వకేట్) పూజారి సమర సింహా గౌడ్ గార్ల పుత్రిక పూజారి ఆధ్య శ్రీ గౌడ్ భరతనాట్య ప్రదర్శన యాదాద్రి లోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయినా శ్రీ లక్ష్మి నరసింహా స్వామి జన్మ నక్షత్రం పర్వదినానా గిరి ప్రదక్షిణ మహోత్సవం శ్రీ వేంకట అన్నమాచార్య సేవ ట్రస్ట్ సంస్కృతీ తెలంగాణ వారి ఆధ్వర్యంలో శ్రీమాన్ శ్రీ శ్రీ శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల వారి ద్వాదశ తరము అన్నమయ్య సేవ తెలంగాణ డైరెక్టర్ శ్రీమతి మీనాక్షి శ్రీనివాస్ పర్యవేక్షణలో

ఆధ్య నృత్యాలయా నాట్యా చారిణి గురువర్యులు నారాయణ పేట జిల్లా సంస్కృతిక సమైక్య భారతి అధ్యక్షులు, మక్తల్ ఆధ్య నృత్యాలయ ఫౌండర్ శ్రీమతి జోషి హారతి గోపాలచార్య గారి ఆశీర్వచనంతో దిగువ గోపురము వద్ద నిర్వహించబడిన సంస్కృతిక పాల్గొనడం జరిగింది

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

:ఇంటర్మీడియట్ విద్య జిల్లా నోడల్ ఆఫీసర్ ఎం.హృదయరాజు




**మల్దకల్ ఆగస్టు01(ప్రజా జ్యోతి డివిజన్):**జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తూ, ఉద్యోగ విరమణ పొందిన దేవసేనారెడ్డి సేవలు మరువలేనివి,చిరస్మరణీయమైనవి అని కొనియాడాడ జరిగింది.ఈ సందర్భంగా దేవసేనారెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జి.కృష్ణ అధ్యక్షతన ఏర్పాటుచేసిన అభినందన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇంటర్మీడియట్ విద్య జిల్లా నోడల్ ఆఫీసర్ ఎం.హృదయ రాజు మాట్లాడుతూ,సమయపాలనకు, క్రమశిక్షణకు,ఎదుటివారిని గౌరవించడంలో దేవసేనారెడ్డి ఆదర్శప్రాయము అని విద్యార్థులకు సూచించారు. దాదాపు గత 21 సంవత్సరాల నుండి మానవపాడు ,మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తన యొక్క సేవలు విద్యార్థులకు అందిస్తూ అనేకమంది విద్యార్థులను ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడడానికి దోహదపడ్డాడన్నాడు.ఈయన నుంచి విద్యార్థులు సమయపాలన,క్రమశిక్షణ అందిపుచ్చుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ జి కృష్ణ మాట్లాడుతూ, వయసులో పెద్దవారైనా సరైన సమయానికి కళాశాలకు వచ్చి విద్యార్థులతో మమేకమవుతు ఎప్పటికప్పుడు పాఠ్యాంశాలను బోధిస్తూ,నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేస్తు మార్గదర్శకంగా ఉన్నారన్నారు.అదేవిధంగా ఆయన విద్యార్థులకు చేసిన ఉపకారం వలన దేవుడు ఆయన పిల్లలపై మంచి ఆశీస్సులు ఇవ్వడం వల్లే ఈరోజు ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడ్డారు అన్నారు.రిటైర్డ్ ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎం రఘునాథ్ మాట్లాడుతూ,ఆయన భావి జీవితం ప్రతిరోజు కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆయురారోగ్యాలతో ,అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. అదేవిధంగా రిటైర్డ్ ప్రిన్సిపల్ రంగస్వామి మాట్లాడుతూ,దేవసేనారెడ్డి మంచి విలువలు గల కుటుంబం నుండి రావడం వలన ఆయనకు సమయపాలన ,క్రమశిక్షణ అలవాటైందని ఆయన కుటుంబంతో ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీత దేవసేన రెడ్డి మాట్లాడుతూ,నాకు క్రమశిక్షణ ,సమయపాలన, ఎదుటివారిని గౌరవించడం వంటి లక్షణాలు నా గురువుల నుండి అలవాటు పడ్డాయి అని తెలియచేస్తు కావున విద్యార్థులు కూడా గురువుల నుండి వాటిని అలవర్చుకోవాలని సూచిస్తు నాకు ఈ 21 సంవత్సరాల నుండి ఇంటర్మీడియట్ విద్యలో సహకారం అందించినటువంటి ప్రతి ఒక్క ఉద్యోగికి ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గద్వాల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి.వీరన్న,సీనియర్ లెక్చరర్ దేవేందర్ రెడ్డి, అధ్యాపకులు నరసింహులు,రామాంజనేయులు గౌడ్, గోవర్ధన్ శెట్టి, భాగ్యలక్ష్మి ,రాఘవేందర్,మాధురి, నీలవేణి ,శ్రీకాంత్, బాలకృష్ణ, సుధాకర్ మరియు అధ్యాపకేతర సిబ్బంది ఇతర కళాశాలల అధ్యాపకులు,పూర్వ విద్యార్థులు పాల్గొని ఘనంగా ఉద్యోగ విరమణ పొందిన దేవసేనారెడ్డిని సన్మానించడం జరిగింది.


# బాల కార్మికుల రక్షణే లక్ష్యంగా పోలీస్ వ్యవస్థ పనిచేస్తుంది

నెల రోజులలో 133 మంది పిల్లలను రిస్క్యూ టీం కాపాడింది




**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 1** ఆపరేషన్ ముస్కాన్11 ను జూలై 1 నుండి 31 వరకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నెల రోజులపాటు నిర్వహించగా ఇందులో మొత్తం 133 మంది బాల బాలికలను గుర్తించి వారి తల్లిదండ్రులకు బంధువులకు అప్పగించడం జరిగిందని జిల్లా ఎస్పీ డి జానకి శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం ఆమె మాట్లాడుతూ అన్ని శాఖల వారు సమన్వయంతో పని చేసినందుకు ఈ ఆపరేషన్ ముస్కాన్ విజయవంతమైంది ఆమె తెలిపారు.బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా బడి ఈడు పిల్లలను బడులలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు రాష్ట్ర దేశ అభివృద్ధి యువతపై ఆధారపడి ఉంటుందని తెలిపారు.ఈ ఆపరేషన్లో పోలీస్ లు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ లేబర్ డిపార్ట్మెంట్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్ హెల్త్ డిపార్ట్మెంట్ల సమన్వయంతో ముమ్మరంగా రిస్క్యూ కార్యక్రమాలు చేపట్టారు. రిస్క్యూ చేసిన వారిలో 122 మంది బాలురు 11 మంది బాలికలు ఉన్నారు. వీరిలో 38 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కాగా వారిలో 34 మంది బాలురు 4 మంది బాలికలు ఇటుక బట్టీలలో హోటళ్ళు లో కిరాణ షాపులు లో మెకానిక్ షాపులు లో రోడ్లపై భిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చి అనంతరం తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు బాల కార్మికులతో పని చేయించిన సంబంధిత షాపు యజమానులపై మొత్తం 43 కేసులు నమోదు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ ఎన్.బి. రత్నం ప్రతిరోజూ సమీక్షిస్తూ సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు కార్యక్రమంలో పాల్గొన్న అన్ని శాఖల అధికారులను పోలీస్ సిబ్బందిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు సంవత్సరం పొడవునా ఎప్పుడైనా బాల కార్మికుల విషయమై సమాచారం కలిగినవారు వెంటనే డయల్ 100 లేదా జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్ 8712659360 కి సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## ఉపాధ్యాయుల కొరతతో రోడ్డెక్కిన విద్యార్థులు



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 01 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం ఖానాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 170 మంది విద్యార్థులకు గాను ఐదుగురు ఉపాధ్యాయులు, ఒక ప్రధాన ఉపాధ్యాయుడు ఉండాల్సిన స్థానంలో ముగ్గురే ఉపాధ్యాయులు ఉండటంతో విద్యార్థులకు సరైన బోధన అందడం లేదన్న ఉద్దేశంతో గ్రామస్తులు విద్యార్థినీ విద్యార్థులతో కలిసి రహదారిపై గంటకు పైగా రాస్తారోకో నిర్వహించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పాఠశాలల్లో ఉన్నటువంటి ఉపాధ్యాయుల కొరతను తీర్చే దిశగా వెంటనే ఉపాధ్యాయులను నియమించి తమకు న్యాయం చేయాలని కోరుతూ విద్యార్థులు నినాదాలు చేస్తూ రాస్తారోకో చేపట్టారు. విద్యార్థులు వివిధ గ్రామాలకు వెళ్లే రహదారిపై రాస్తారోకా చేయడం వల్ల కిలోమీటర్ కు పైన వాహనాలు నిలిచిపోయాయి. తమ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉండటం వల్ల ఏడవ తరగతి విద్యార్థులు ఒకటి,రెండు తరగతులకు విద్యార్థులకు బోధిస్తున్నట్లు విద్యార్థులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న కాంప్లెక్స్ హెచ్ఎం బాదేపల్లి వెంకటయ్య చరవాణి ద్వారా పై అధికారులతో మాట్లాడి వారం లేక పది రోజుల్లో ఉపాధ్యాయుల కొరతను తీరుస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు రాస్తారోకో విరమించారు. ఇట్టి నిరసన కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులతోపాటు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కును పంపిణీ చేసిన తాసిల్దార్..



**దేవరకద్ర ఆగస్టు 1 ప్రజాజ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో గ్రామానికి చెందిన జెట్టి బాబు కుటుంబ సభ్యులకు స్థానిక తహసిల్దార్ కృష్ణయ్య కళ్యాణ లక్ష్మి చెక్కును పంపిణీ చేశారు. పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి చెక్కు ఒక వరం లాంటిదని దానిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఫరూక్ అలీ హనుమంత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ)గా బాధ్యతలు తీసుకున్న ఎస్ శ్రీను



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఆగస్టు01:**ప్రజల సమస్యలపై స్పందిస్తూ పనిచేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.కల్వకుర్తి ఆర్డీవో గా పనిచేస్తూ పదోన్నతిపై నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) గా బాధ్యతలు తీసుకున్న ఎస్ శ్రీను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

# విధ్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు1** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండల పరిధిలోని పేరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు శుక్రవారం నాడు విద్యార్థులకు 60 వేలు విలువగల క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. 1979- 80 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు వీరేష్ జలంధర్ లక్ష్మణ్ లు తాము చిన్ననాడు చదువుకున్న పాఠశాలలో ప్రస్తుత విద్యార్థులు సరైన క్రీడ సామాగ్రి లేక క్రీడలకు దూరంగా ఉంటున్నారన్న విషయం ప్రధానోపాధ్యాయురాలు పద్మ తో తెలుసుకొని విద్యార్థులకు క్రీడా సామాగ్రులు క్రికెట్ కిట్స్ క్యారం బోర్డ్స్ చెస్ బోర్డ్స్ వాలీబాల్స్ రింగ్ బాల్స్ క్రీడాకారులకు డ్రెస్ మెటీరియల్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంత అవసరమనీ క్రీడలు మానసిక శారీరక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. తాము చదువుకున్న రోజుల్లో క్రీడలకు అధిక ప్రాధాన్యత




ఉండదని నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు క్రీడలకు దూరంగా ఉంటూ పుస్తకాలకు దగ్గరగా ఉంటున్నారని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం పూర్వ విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ ఉపాధ్యాయ బృందం గ్రామ పూర్వ విద్యార్థులు జిల్లా సగర సంగం ఉపాధ్యక్షుడు ఆర్ సి శ్రీనివాస్ సాగర్. ఆర్ సురేష్. విజయ్ కుమార్. పి రాజగోపాల్ రెడ్డి. ఎం నాగిరెడ్డి .ఎం చంద్రారెడ్డి. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది:

మంత్రి వాకిటి శ్రీహరి

రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసిన మంత్రి

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 01 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని ఊట్కూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన రేషన్ కార్డులు,ఇండ్ల ప్రొసీడింగ్స్,కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర పశుసంవర్ధక , మత్స్య పాడి పరిశ్రమ అభివృద్ధి క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పాల్గొని లబ్ధిదారులకు రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు,కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వలన గ్రామీణ పేద ప్రజలకు ఆశావహమైన భవిష్యత్తు నెలకొంటోంది. ముఖ్యంగా గృహ భద్రత, ఆహార భద్రత, మరియు వివాహ సహాయం వంటి పథకాల ద్వారా సామాజిక న్యాయం అమలవుతోంది అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వరి వేస్తే ఉరి అన్న గత ప్రభుత్వానికి వరి వడ్లతో సిరి సంపదన కూడా చేసుకోవచ్చని తెలిపింది ఈ ప్రజా ప్రభుత్వం అని అన్నారు. మక్తల్



నియోజకవర్గంలో 39 కోట్ల రూపాయలు బోనస్ ద్వారా ప్రభుత్వం రైతులకు ఇచ్చిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సన్నబియ్యంను పంపిణీ చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ ద్వారా నిరాశ్రయ కుటుంబాలకు గృహ కల్పన, రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత, కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ పథకాల ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు మద్దతు అందించడంలో ప్రభుత్వం కట్టుబాటుతో ఉందని మంత్రి స్పష్టం చేశారు. ,ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసులు,మండల స్థాయి అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబ్న గర్ జిల్లా 23వ మహాసభలు జయప్రదం చేయండి

సిపిఐ జిల్లా కార్యదర్శి బీ.బాలకిషన్

**మహబూబ్ నగర్ ఆగస్టు 1 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** సిపిఐ జిల్లా 23వ మహాసభలు జడ్చర్ల పట్టణ కేంద్రంలో ఈనెల 5,6తేదీలలో గౌడ ఫంక్షన్ హాల్లో జరిగే మహాసభలు విజయవంతనికై పార్టీ శ్రేణులతో కలిసి మాస్ ఫండ్ క్యాంపియన్ చిరు వ్యాపారాలు వీది వ్యాపారస్తులతో విరాళాలు సేకరించారు. మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు తో పాటు మాజీ శాసనసభ్యులు సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి పాల్గొంటారని ఈ మహాసభలలో పార్టీ భవిష్యత్తు ప్రణాళికలు పోరాట రూపాలను సిద్ధం చేసుకుని పేద ప్రజల కోసం కార్మికుల కోసం ఉదండాపూర్ నిర్వాసితులకు, న్యాయం జరిగే వరకు పోరాటం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల మండల పార్టీ కార్యదర్శి బాగి కృష్ణయ్య, రైతు సంఘం నాయకులు, అలవాల్ రెడ్డి, చాంద్ బాషా మహేష్, ఆంజనేయులు, కోట కదిరి



నరసింహ కుమార్, జంగయ్య, మహిళా సంఘం నాయకురాలు భార్గవి ఇందిరా సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన నాయకులు..



**దేవరకద్ర ఆగస్టు 1 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారు బోయ అంజమ్మ ఇంటి నిర్మాణం కొరకు మున్సిపాలిటీ అధికారుల సమక్షంలో పూజ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సీత నాయక్, ప్రవీణ్ కుమార్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఫారుఖ్ అలీ, దేవస్థానం చైర్మన్ నర్సింహా రెడ్డి, నాయకులు అది హన్మంత్ రెడ్డి,అంజన్ కుమార్ రెడ్డి, కుర్వ రాంపండు,జవహర్, జగన్ మోహన్ రెడ్డి, గౌని రాము, రఘు, బోల్గం శ్రీను ,రామస్వామి ,వీరాంజనేయులు కుర్వ రవి,శ్రీనివాస్ సాగర్, శేఖర్ రెడ్డి,రామాంజనేయులు,చెన్నప్ప, తూట్ల వెంకట్, కొండన్న, కుర్వ చిన్నన్న తదితరులు పాల్గొన్నారు.

## కోస్గి పట్టణ ప్రగతి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు01**:నారాయణ పేట జిల్లా కోస్గి పట్టణంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పార్క్ అభివృద్ధి కోసం గుర్తించబడిన భూములను చూశారు. వాటిలో వేణుగోపాల్ స్వామి ఆలయ భూమి 6 ఎకరాలు (కొడంగల్ రోడ్డు, కుడి వైపు) 2. సెరి కల్చర్ రోడ్డు: 6 ఎకరాలు (ప్రస్తుత మినీ గ్రౌండ్)3. శివాజీ జంక్షన్ హాస్పిటల్ రోడ్డు: ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ అమ్మవారు ఆలయానికి 3 ఎకరాలు (మైనస్ 1.20 గుంటలు)4. హాస్పిటల్ డ్రెయిన్ భూమి: 0.26 గుంటలు (మునిసిపల్ వాణిజ్య భవనం కోసం ప్రతిపాదించబడింది)5. మహబూబ్ నగర్ రోడ్డు నుండి శివాజీ విగ్రహం: 1 ఎకరం స్థలాన్ని పరిశీలించారు. అలాగే బ్యాడ్మింటన్ కోర్టు సందర్శన చేశారు. కోర్టుకు వెళ్ళే రోడ్డు గుర్తులు,డివైఎస్ఓ సందర్శించడానికి, నిర్వహణను ప్లాన్ చేయడానికి మరియు నిర్వహణ కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. అనంతరం ఆమె మున్సిపల్ పార్క్ ను సందర్శించారు. పార్క్‌ను శుభ్రం చేయించాలని, ఆట వస్తువులు,పరికరాలను సరిగ్గా ఏర్పాటు చేయాలని కమిషనర్ నాగరాజు ను సూచించారు. భూమి కేటాయింపు మరియు పార్క్ అభివృద్ధి ప్రణాళికలపై తదుపరి చర్య బ్యాడ్మింటన్ కోర్టు కోసం నిర్వహణ కమిటీ ఏర్పాటు, పార్క్ శుభ్రత మరియు పరికరాల సెటప్‌ను పర్యవేక్షించాలని ఆదేశించారు.

# విద్యార్థుల చేత వెట్టిచాకిరి చేయిస్తున్న గురుకులాలు

- ఇటిక్యాల సాంఘిక గురుకులాల్లో విద్యార్థుల చేత బాత్రూమ్స్,బండలు కడగిస్తున్నరు
- ఆలుగు వర్షిని చెప్పిందంట పిల్లల చేత పనిచేంచాలని
- తక్షణమే ఆగురుకుల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన
- విద్యార్థి సంఘాల నాయకులు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 01:** విద్యార్థుల చేత వెట్టి చాకిరీ చేయిస్తున్న గురుకులాల ప్రిన్సిపాల్ లు విద్యార్థుల చేత వెట్టి చాకిరీ చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలంటూ విద్యార్థి సంఘా నాయకులు శుక్రవారం గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ని కలిసి ఫిర్యాదు చేసిన విద్యార్థి సంఘ నాయకులు అనంతరం విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ ఇటిక్యాల మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలలో విద్యార్థుల చేత వెట్టి చాకిరీ చేయించడం నేరం. విద్యార్థుల చేత బాత్రూమ్స్,టాయిలెట్స్ బండలు,కడిగించడం చట్టరీత్య నేరం. ఇంటిదగ్గర పిల్లలు చదువుకోరు అని చెప్పేసి తల్లిదండ్రులు హాస్టల్లో వదిలేస్తే ఆపిల్లల చేత ప్రిన్సిపాల్ లు మాత్రం పిల్లల చేత వెట్టి చాకిరి పని చేయిస్తూ,అక్కడ పనిచేసేవారిని తీసివేసి డబ్బులు మింగిలించుకుంటున్నారుకాబట్టి తక్షణమే ఇటిక్యాల సాంఘిక సంక్షేమ గురుకుల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నం 18 సంవత్సరాలు నిండని బాల కార్మికులు అయితే ప్రభుత్వ గురుకులాల చదువుతున్న విద్యార్థులతో ఎందుకు పనిచేస్తున్నారని అడుగుతే ఆలుగు వర్షిని ఆర్డర్ ఇచ్చిందని తెలుపుతున్నారు ప్రతిరోజు గురుకులాల్లో నిత్యం విద్యార్థులతో పనులు చేపిస్తూ బండలు తుడిపిస్తూ కసూర్చాలని ఆదేశాలు జారీ చేస్తున్నరు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాబుద్ధులు నేర్పుతారని ఇటిక్యాల గురుకులలో పంపితే విద్యార్థులతో వేట్టిచాకిరి చేయించడం ఎంతవరకు సమంజసం అదేవిధంగా మొన్న కూడా అలంపూర్ చౌరస్తాలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో కూడా విద్యార్థుల చేత వెట్టి చాకిరి చేయించారు. చదువుకునే విద్యార్థులను రోడ్డు బాట పట్టిస్తున్న దుర్మార్గమైన ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.మొన్న అలంపూర్ చౌరస్తాలోని మహాత్మ జ్యోతిరావు పూలే విద్యార్థులు వసతులు లేవని రోడ్డు బాట.జిల్లాలోని అన్ని గురుకులలో, కేజీబీవీ లలో మరియు వసతి గృహాలలో తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ కి నాయకుడు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు హలీంపాషా, పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు దానయ్య, యు ఎస్ ఎఫ్ ఐ సహాయ కార్యదర్శి రంగస్వామి.

# మహిళలు-పిల్లలు మానవ అక్రమ రవాణా కు దూరంగా ఉండాలి




-హ్యూమన్ ట్రాఫికింగ్ వీణ రెడ్డి



**నాగర్ కర్నూల్ : ఆగస్టు 01 ప్రజా జ్యోతి** కోడేర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం షీ-టీం ఆధ్వర్యంలో హ్యూమన్ ట్రాఫికింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా హ్యూమన్ ట్రాఫికింగ్ వీణరెడ్డి మాట్లాడుతూ చిన్నారులను చిదిమెసే నీచులు ఏక్కడో ఉండరని మనతోనే మంచిగా నటిస్తూ స్నేహితుల రూపంలో ఉండి పిల్లలపై దుర్మార్గపు చేష్టలకు పాల్పడుతున్నారని వారిని అడ్డుకునేందుకు ప్రభుత్వం పొక్ సో చట్టాన్ని తీసుకొచ్చిందని,ఈ చట్టం కోసమే జిల్లాలో భరోసా కేంద్రం ఏర్పాటు చేయబడిందని ఇందులో సమగ్ర సహాయంతో పాటు వైద్య సహాయం,న్యాయ సహాయంతో పాటు మానసిక కౌన్సెలింగ్ తో పాటు అనేక రకాల సహాయం అందిస్తూ బాధితులకు అండగా ఉంటుందని అన్నారు.ఈ మధ్య మహిళల పట్ల హింసాత్మక ప్రవర్తన పెరగడాన్ని గమనించవచ్చని దీని వల్ల మహిళలు తమ పూర్తి సామర్థ్యంతో పని చేయలేకపోతున్నారనేది వాస్తవమని, వక్రబుద్ధితో చూడడం,కూతలు కూయడం,లైంగిక పరమైన మాటలు మాట్లడడం,స్టాకింగ్,ఇబ్బందికర పాటలు పాడడం ఫ్లాషింగ్,తడమడం అత్యాచారం వంటి అసభ్యకరమైన వీడియోలు చూపుట వంటివి "సెక్సువల్ అగ్రెషన్"కిందకి వస్తాయని నేరాలకు పాల్పడేవారు బహిరంగ ప్రదేశాలు,కళాశాలలు, కార్యాలయాల వద్ద మహిళలను వేధించడానికి తెలివిగల మార్గాలను ఎన్నుకుంటారని అన్నారు. రాష్ట్రంలో ఇలాంటి పీడ లేకుండా భద్రతాభావాన్ని కలుగ జేయడానికి,సురక్షిత వాతావరనం కోసం షీ టీం జిల్లా వ్యాప్తంగా పనిచేస్తుందని మహిళలకు, అమ్మాయిలకు ఏమైనా సమస్యలు వస్తే వెంటనే 8712657676 నెంబర్ కు కాల్ చేయాలని,షీ టీం జిల్లా ఇంచార్జి విజయలక్ష్మి వివరించారు. మానవ అక్రమ రవాణా అనేది ఒక తీవ్రమైన నేరమని,ఇది బాధితుల జీవితాలను నాశనం చేస్తుందని ఈ నేరాన్ని అరికట్టడానికి అక్రమ రవాణా నిరోధక చట్టం చాలా ముఖ్యమైనని ఈ చట్టంతో బాధితులకు రక్షణ కల్పించడమే కాకుండా,అక్రమ రవాణాకు పాల్పడిన వారిని శిక్షించడంతో భవిష్యత్తులో ఇలాంటి నేరాలు జరగకుండా నిరోధించవచ్చని దీనికోసం జిల్లా వ్యాప్తంగా హ్యూమన్ ట్రాఫికింగ్ పనిచేస్తుందని మెంబెర్ శేఖర్ గౌడ్ వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహులు, సీనియర్ లెక్చరర్ శ్రీమతి పద్మావతమ్మ,షీటీం మెంబెర్ వెంకటయ్య,భరోసా టీం జ్యోతి,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఇట్లు జిల్లా పోలీస్ కార్యాలయం ...

# సాలార్ నగర్ గ్రామానికి ప్రత్యేక రెవెన్యూ నక్ష మ్యాప్ రూపొందిస్తాం

- నక్ష మ్యాప్ రూపొందించడం వల్ల రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండదు
- పైలెట్ ప్రాజెక్ట్ కింద 40 రోజులపాటు కొనసాగిన భూ సర్వే
- కన్సల్టెన్సీ పహాని పట్టాదారుల వివరాలు సమగ్రంగా రూపొందించాలి
- జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు1** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల పరిధిలో సాలార్ నగర్ గ్రామంలో శుక్రవారం నాడు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన సందర్భంగా 40 రోజులపాటు కొనసాగిన భూ సర్వే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి హాజరై ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్ర ప్రభుత్వం ఐదు జిల్లాలను ఎంపిక చేసుకొని అందులో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం సాలార్ నగర్ గ్రామాన్ని ఎంపిక చేసుకోవడం జరిగిందని ఆమె తెలిపారు.1923 చట్టం ఆక్ట్ ప్రకారం గ్రామానికి సంబంధించిన రెవెన్యూ నక్ష రూపొందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ రెవెన్యూ నక్ష రూపొందించడం వల్ల రైతులకు తమ భూమి యొక్క సర్వే నెంబర్లను ఈజీగా తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. రైతుల యొక్క భూమి పట్టాదారుని పేరుమీద లేకుండా ఇతరుల పేరు మీద పడినట్లయితే నక్ష ద్వారా తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. కన్సల్టెన్సీ పహాని పట్టాదారుని వివరాలను తెలుసుకోవడానికి ఈ రెవెన్యూ నక్ష వల్ల రైతుల యొక్క భూమి హద్దులను బ్రౌన్దీస్ ను తెలుసుకోవడానికి చాలా ఉపయోగపడుతుందని అన్నారు.ఎంజాయ్ మెంట్ సర్వే చేసి ఫీల్డ్ రిజిస్టర్ నక్ష ప్రకారం 61 మంది భూమి రికార్డులో ఉన్నట్లు తెలిపారు 9 మంది మోకపై ఉండి రికార్డులో లేనట్లు ఆమె అన్నారు. ప్రభుత్వ భూముల విషయంపై పారదర్శకంగా సమగ్ర విచారణ చేపట్టి వారి వారి భూములను వారికి అప్పగించేటట్లు కృషి చేయాలని అన్నారు. మళ్లీ అవసరమైతే రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రీ భూ సర్వే నిర్వహించి రిపోర్ట్ ఇవ్వాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ నరసింహారెడ్డి. ఆర్డీవో నవీన్. సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి కిషన్ రావు. ఎమ్మార్వో మల్లికార్జున రావు. ఎంపీడీవో హరిచంద్ర రెడ్డి. డిప్యూటీ తాసిల్దార్ మాధవి. ఆర్ ఐ యాసిన్.తాసిల్దార్ సిబ్బంది. పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి. గ్రామ ప్రజలు రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ అప్పగించిన ఎస్ఐ నాగన్న..



**దేవరకద్ర ఆగస్టు 1 ప్రజాజ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో తేదీ 11.04.2025 నాడు ఉదయం 10 గంటలకు దేవరకద్ర బస్ స్టాప్ దగ్గర గోపి అను అతను బస్సు ఎక్కడానికి ఉండగా మొబైలు మిస్ అయింది. అట్టి మొబైల్ గురించి దేవరకద్ర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దాని పోలీసు వారూ సి ఈ ఆర్ పోర్టల్ ఎంటర్ చేసి ఐటీ సెల్ సహాయం తో ఎస్సై మరియు సిబ్బంది పోలీసు వారు ట్రేస్ చేసి మళ్ళీ అతనికి పోయిన సెల్ ఫోను శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై నాగన్న అప్పగించారు. పోయిన వస్తువు దొరికినందుకు ఎస్ఐకి మరియు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరమ్మ లబ్ధిదారులకు లక్ష రూపాయల చెక్కు అందజేత

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 01 ఆగస్టు (ప్రజా జ్యోతి)** నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో బేస్మెంట్ లెవెల్ కంప్లీట్ అయిన ఇందిరమ్మన్న లబ్ధిదారులన బల్ల వెంకటమ్మకు కోటకొండ గ్రామం స్పెషల్ ఆఫీసర్ రాములు చేతుల మీదుగా లక్ష రూపాయల చెక్కు ను ఇవ్వడం జరిగిందని అన్నారు గ్రామపంచాయతీ కార్యదర్శి చాణిక్య రెడ్డి. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామంలోని మిగతా లబ్ధిదారు త్వరగా వారి ఇంటి నీ పూర్తిచేస్తే వారికి కూడా చెక్కులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కోటకొండ తాజా మాజీ ప్రజాప్రతినిధులు జయలక్ష్మి కెంచె శ్రీను వెంకట్ రాములు గౌడ్ . మాజీ వార్డ్ నెంబర్ శాఖ ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల రాజు ప్రభంజన్ రావ్ . సిపిఎం పార్టీ నాయకులు బాలప్ప. దస్తప్ప



. బిల్ కలెక్టర్ నరసింహ ఏఎన్ఎం అనురాధ అంజమ్మ నరసమ్మ కృష్ణవేణి కల్పనా వెంకటేశ్వరి జయలక్ష్మి. అంగన్వాడీ టీచర్స్ బుగ్గమ్మ రుక్మిణి అంజమ్మ వెంకట్ లక్ష్మి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# జిల్లా స్థాయి అవార్డులను ప్రధానం చేసిన కలెక్టర్

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు01:**నీతి ఆయోగ్ – ఆకాంక్ష బ్లాక్ కార్యక్రమం కింద శుక్రవారం జిల్లా అధికారులు, నర్వ మండల అధికారులు మరియు సంపూర్ణ అభియాన్ సమ్మన్ సమరోహ్ కింద నర్వలోని ఫ్రంట్‌లైన్ కార్మికులకు సౌకర్యాలు కల్పించడానికి జిల్లా కేంద్రంలోని శీలా గార్డెన్స్ లో జిల్లా స్థాయి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధ్యక్షత వహించి సంపూర్ణ అభియాన్ – ఆరోగ్యం, పోషకాహారం, వ్యవసాయం మరియు సామాజిక అభివృద్ధి రంగాల నుండి సూచికల సంతృప్తత గురించి మాట్లాడారు. నర్వ బ్లాక్‌లోని జిల్లా అధికారులు, మండల అధికారులు, ఫ్రంట్‌లైన్ కార్మికులకు అవార్డులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ మాట్లాడుతూ నిజాయితీగా పని చేయాలని మరియు కే పీ ఐ సూచికలను సంతృప్తి పరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీ ఆర్ డి ఓ/ నోడల్ అధికారి మొగులప్ప,జిల్లా పంచాయతీ అధికారి



సుధాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, డాక్టర్ శైలజ, నర్వ ఎంపీడీవో శ్రీనివాస్, సిడిపిఓ, మెప్మా అధికారులు, నీతి ఆయోగ్ కోఆర్డినేటర్, మండల అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు,ఉపాధ్యాయులు, ఏ ఎన్ ఎం లు, ఏ ఈ ఓ లు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోస్గి పట్టణ ప్రగతి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్




**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు01:**నారాయణ పేట జిల్లా కోస్గి పట్టణంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పార్క్ అభివృద్ధి కోసం గుర్తించబడిన భూములను చూశారు. వాటిలో వేణుగోపాల్ స్వామి ఆలయ భూమి 6 ఎకరాలు (కొడంగల్ రోడ్డు, కుడి వైపు) 2. సెరి కల్చర్ రోడ్డు: 6 ఎకరాలు (ప్రస్తుత మినీ గ్రౌండ్)3. శివాజీ జంక్షన్ హాస్పిటల్ రోడ్డు: ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ అమ్మవారు ఆలయానికి 3 ఎకరాలు (మైనస్ 1.20 గుంటలు)4. హాస్పిటల్ డ్రెయిన్ భూమి: 0.26 గుంటలు (మునిసిపల్ వాణిజ్య భవనం కోసం ప్రతిపాదించబడింది)5. మహబూబ్ నగర్ రోడ్డు నుండి శివాజీ విగ్రహం: 1 ఎకరం స్థలాన్ని పరిశీలించారు. అలాగే బ్యాడ్మింటన్ కోర్టు సందర్శన చేశారు. కోర్టుకు వెళ్ళే రోడ్డు గుర్తులు,డివైఎస్ఓ సందర్శించడానికి, నిర్వహణను ప్లాన్ చేయడానికి మరియు నిర్వహణ కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. అనంతరం ఆమె మున్సిపల్ పార్క్ ను సందర్శించారు.పార్క్‌ను శుభ్రం చేయించాలని, ఆట వస్తువులు,పరికరాలను సరిగ్గా ఏర్పాటు చేయాలని కమిషనర్ నాగరాజు ను సూచించారు.భూమి కేటాయింపు మరియు పార్క్ అభివృద్ధి ప్రణాళికలపై తదుపరి చర్య బ్యాడ్మింటన్ కోర్టు కోసం నిర్వహణ కమిటీ ఏర్పాటు, పార్క్ శుభ్రత మరియు పరికరాల సెటప్‌ను పర్యవేక్షించాలని ఆదేశించారు.

## ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకోవాలి.

**లి కే మల్లయ్య మాదాసి కురువ.**



**చిన్నంబావి,ఆగస్టు 01 (ప్రజా జ్యోతి)** శ్రీశైలం నిర్వాసితులకు ఇచ్చిన మాటను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలని శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితుల పోరాట సమితి నాయకులు కే పెద్ద మల్లయ్య మాదాసి కురువ అన్నారు .శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి గారు జటప్రోలు గ్రామానికి విచ్చేసిన సందర్భంగా శ్రీశైలం నిర్వాసితులకు 98 జీవోను అమలు చేసే విషయమై జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదరం రాజనర్సింహకు అప్ప చెప్పడం జరిగింది. గత పాలకుల మాదిరి కాకుండా త్వరగా సమస్యను పరిష్కరించాలని కోరారు. చిన్నంబావి మండలం వెల్లటూరు గ్రామానికి ఉపముఖ్యమంత్రి విక్రమార్క వస్తున్న సందర్భంగా వారికి కూడా విలేకరుల ద్వారా ఇట్టి విషయాన్ని ఆయన దృష్టికి కూడా తెలియజేస్తున్నాము. మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారు దృష్టి పెట్టి నిర్వాసితుల జీవితాలలో వెలుగులు నింపాలని అన్నారు. ఆంధ్ర పాలకుల నిర్లక్ష్యానికి గురైన జీవో 98 అమలు చేసే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని చెప్పారు. లేనియెడల నిర్వాసితులకు పోరాటాలే మార్గం అని తెలిపారు .ఈ సమావేశంలో పాల్గొన్న వారు అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షుడు పెదమారు సుధాకర్, కాశన్న యాదవ్, మునిస్వామి. తదితరులు ఉన్నారు

## విధార్థులకు క్రీడా సామాగ్రి పంపిణి...



**దేవరకద్ర,ఆగస్ట్ 1 ప్రజా జ్యోతి** దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండల పరిధిలోని పేరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు శుక్రవారం విద్యార్థులకు 60 వేలు విలువగల క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. 1979- 80 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు వీరేష్, జలంధర్,లక్ష్మణ్ లు తాము చిన్ననాడు చదువుకున్న పాఠశాలలో ప్రస్తుత విద్యార్థులు సరైన క్రీడ సామాగ్రి లేక క్రీడలకు దూరంగా ఉంటున్నారన్న విషయం ప్రధానోపాధ్యాయురాలు పద్మ ద్వారా తెలుసుకొని విద్యార్థులకు క్రీడా సామాగ్రులు, క్రికెట్ కిట్స్, క్యారం బోర్డ్స్, చెస్ బోర్డ్స్, వాలీబాల్స్,రింగ్ బాల్స్, క్రీడాకారులకు డ్రెస్ మెటీరియల్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. .విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంత అవసరమనీ,క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు.తాము చదువుకున్న రోజుల్లో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఉండేదని,నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు క్రీడలకు దూరంగా ఉంటూ పుస్తకాలకు దగ్గరగా ఉంటున్నారని పేర్కొన్నారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం పూర్వ విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ, ఉపాధ్యాయ బృందం, గ్రామ పూర్వ విద్యార్థులు జిల్లా సగర సంగం ఉపాధ్యక్షుడు ఆర్ సి శ్రీనివాస్ సాగర్, ఆర్ సురేష్, విజయ్ కుమార్,పి రాజగోపాల్ రెడ్డి,ఎం నాగిరెడ్డి,ఎం చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

- హన్వాడ మండలం టంకర మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జడ్.పి. ఉన్నత పాఠశాల ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**మహబూబ్ నగర్ ఆగస్టు 1 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** విద్యార్థులకు ఉత్తమ బోధన తో పదవ తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం హన్వాడ మండల పరిధిలోని టంకర గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో 1వ తరగతి గదికి వెళ్లి విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యం పరీక్షించారు. 1,2 అంకెలు చదివించారు. విద్యార్థులు అందరూ బాగా చెప్పడంతో కలెక్టర్ సంతోషం వ్యక్తం చేసి అభినందించారు. 10వ తరగతి భౌతిక శాస్త్రం జరుగుతున్న క్లాస్ ను పరిశీలించారు. విద్యార్థులలో పాఠ్యాంశాలు, ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. 10 వ తరగతిలో గత సంవత్సరం ఉత్తీర్ణత శాతం గురించి అడిగారు గత సంవత్సరం 32 మందికి 20 మంది ఉత్తీర్ణులు అయ్యారని ఉపాధ్యాయులు తెలిపారు. ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉందని, ఈ సంవత్సరం 10 వ తరగతి లో 44 మంది విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులు అయ్యేలా ఉపాధ్యాయులు వెనుక బడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఎం.పి.డి.ఓ పాఠశాల పట్ల ప్రత్యేకంగా పర్యవేక్షణ చేయాలని అన్నారు. 9 వ తరగతి లో గణితం డిజిటల్ బోధన పరిశీలించారు. అక్కడి నుండి ఏ ఐ ల్యాబ్ ను పరిశీలించింది స్కూల్ పై అంతస్తులో ఉన్న ఏ ఐ లాబ్ ను కిందికి మార్చాలని సూచించారు. అన్ని పాఠశాలలో నిర్మాణంలో ఉన్న డైనింగ్ హాల్, టాయిలెట్స్ లను పరిశీలించి అసంపూర్తిగా ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాల ప్రాంగణమంతా తిరిగి పరిసరాలను పరిశీలించారు. తర్వాత మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు తరగతి గదుల్లోకి ప్రవేశించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం పాఠశాల సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పదో తరగతి ఉత్తీర్ణ శాతం పెంచడంతో పాటు నాణ్యమైన విద్యా బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. గ్రామంలో పల్లె దవాఖానను తనిఖీ చేశారు. గ్రామంలో డెంగు మలేరియా వ్యాధులు ఏమైనా ఉన్నాయా? ఫీవర్ సర్వే చేస్తున్నారా? ఎన్ని ఇండ్లు సర్వే చేశారు అని అడిగారు. ఈ రోజు 25 ఇండ్లు సర్వే చేశాం అని వైద్య సిబ్బంది తెలిపారు. మందులు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు ఎం.పి.డి.ఓ యశోద తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుంచి అనుమతులను గడువులోగా మంజూరు చేయాలి

జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ ఆగస్టు 1 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లాలోని పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుంచి అనుమతులను గడువులోగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం వి.సి.సమావేశం మందిరం లో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశంలో జిల్లా కలెక్టర్ జడ్చర్ల పోలేపల్లి సెజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఓపెన్ డ్రైన్స్ అత్యవసరంగా చేపట్టి పూర్తి చేయాలని టి.జి. ఐ ఐ సి అధికారులను ఆదేశించారు. సమావేశంలో పరిశ్రమలకు సంబంధించిన సమస్యలపై క్షుణ్ణంగా చర్చించడం జరిగింది. పరిశ్రమలలో గాలి, నీటి కాలుష్యం, అన్ని రకాల కాలుష్య కారక పరిశ్రమలను సందర్శించి రిపోర్ట్ సమర్పించాలని, కాలుష్యం, పరిశ్రమలలో ప్రమాదాలు జరగకుండా నివారించుటకు తగిన చర్యలు కూడా పరిశీలించాలని అన్నారు. ఈ కమిటీ లో ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, కాలుష్య నివారణ మండలి ఈ ఈ, జిల్లా వ్యవసాయ అధికారి, పరిశ్రమల శాఖ జి.ఎం.కన్వీనర్ గా గల కమిటీ పరిశ్రమల కాలుష్యం పై ఏర్పాటు చేయడం జరిగిందని పరిశ్రమలను పరిశీలించాలని ఆదేశించారు పరిశ్రమల కు సంబంధించిన ఇబ్బందులు ఉంటే పరిష్కరిస్తామని తెలిపారు. టీ ప్రైడ్ పథకం కింద షెడ్యూల్ కులాలకు చెందిన ఒకరికి ట్రాక్టర్ వాహన పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు కమిటీ ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ పి.ప్రతాప్, కాలుష్య నియంత్రణ మండలి ఈ.ఈ సురేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్



**దేవరకద్ర ఆగస్టు1 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని డోకూరు గ్రామ శివారులో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలను శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు సరైన వసతులు ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. అలాగే మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి ఆయన సహపంక్తి భోజనం చేశారు. పాఠశాలలో విద్యాబోధన ఎలా ఉందని పదవ తరగతి విద్యార్థులకు జరుగుతున్న తరగతి గదికి వెళ్లి పరిశీలించారు. ఆయన వెంట ఉప తహసిల్దార్ దీపిక ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు నాగర్ కర్నూల్ జిల్లాలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటన



**నాగర్ కర్నూల్ : ఆగస్టు 01ప్రజా జ్యోతి** నేడు (శనివారం) నాగర్ కర్నూల్ జిల్లాలో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నాగర్ కర్నూల్ జిల్లా లోని కొల్లాపూర్ నియోజకవర్గంలో పర్యటించి,పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని కలెక్టర్ బాదావత్ సంతోష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం హైదరాబాద్ బేగంపేట్ ప్రజా భవన్ నివాసం నుండి ఉదయం 8:00 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి ముందుగా వనపర్తి జిల్లా లో ఉదయం 11 గంటలకు చిన్నంబావి మండలం వెల్టూరులో 33/11కేవీసబ్ స్టేషన్ ను ప్రారంభిస్తారని,12 గంటలకు కొల్లాపూర్ పట్టణం లోని మినీ స్టేడియం నుంచి వర్చువల్ లో పాన్గల్ లో 220/132 కేవీ సబ్ స్టేషన్ ను,జమ్మాపూర్, మైలారం,వెన్నచర్ల,మర్రికల్,మచ్చుపల్లి,పసుపుల లో 33/11కేవీ సబ్ స్టేషన్లను ప్రారంభిస్తారని,మినీ స్టేడియంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను,మెటీరియల్ ను పంపిణీ చేస్తారని,అనంతరం లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులపంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ ఉత్తర్వులను లబ్ధిదారులకు అందజేసి,కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసిన అనంతరం మినీ స్టేడియంలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.

## వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

-ట్రాఫిక్ ఎస్.ఐ కళ్యాణ్



**నాగర్ కర్నూల్ ( టౌన్ ) ఆగస్టు 02ప్రజా జ్యోతి** వాహనదారులు ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ కళ్యాణ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని టెలిఫోన్ ఎక్స్చేంజ్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ కళ్యాణ్ మాట్లాడుతూ నంబర్ ప్లేట్ లేని వాహనాలను నడపరాదని, ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, ఫోన్ లో మాట్లాడుతూ వాహనాలు నడపరాదనీ, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని, ముఖ్యంగా మద్యం తాగి వాహనాలు నడిపరాదని, ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు.

## జిల్లా కలెక్టర్ ను పరామర్శించిన టీచర్స్ జేఏసీ నాయకులు



**నాగర్ కర్నూల్ : ఆగస్టు 01 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాతృ మూర్తి ఇటీవలే ఆకస్మిక మరణం పొందిన సందర్భంగా శుక్రవారం వరంగల్ లో ఏర్పాటు చేసిన దశదిన కర్మ కార్యక్రమానికి నాగర్కర్నూల్ జిల్లా టీచర్స్ నాయకులు హాజరై కలెక్టర్ ను పరామర్శించి,కలెక్టర్ మాతృమూర్తి శాంతమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీచర్స్ చైర్మన్ దొడ్ల సత్యనారాయణ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు విజయకుమార్, కో- చైర్మన్ రాజారెడ్డి, గుడిపల్లి నిరంజన్, సురేందర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, సాయి రెడ్డి, రవీందర్, సామ రమేష్, ఆంజనేయులు, సీతారాం, సామ రమేష్ లు పాల్గొన్నారు.